షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 321 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 321 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 18 November 2025 PAGES : 8 PRICE : 3/-

## ఏఐ ఉద్యోగాల కంటే అదే పెద్ద సంక్షోభం: ఆనంద్ మహీంద్రా ట్వీట్

### నైపుణ్యం ఉన్న కార్మికుల కొరతే పెద్ద సమస్య అన్న మహీంద్రా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

కృత్రిమ మేధ (ఏఐ) రాకతో వైట్ కాలర్ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే, దీనికంటే పెద్ద సంక్షోభం మన ముందు ఉందని, దాన్ని మనం గుర్తించడం లేదని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతే అసలైన సమస్య అని ఆయన తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు.

అమెరికా ఆటోమొబైల్ దిగ్గజం 'ఫోర్డ్' సీఈవో జిమ్ ఫార్లే ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. ఫోర్డ్‌లో ప్రస్తుతం 5,000 మెకానిక్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిలో చాలా వాటికి వార్షిక వేతనం రూ. కోటి (1,20,000 డాలర్లు)కి పైగా ఉన్నప్పటికీ భర్తీ కావడం లేదని మహీంద్రా పేర్కొన్నారు. ఇది కేవలం ఫోర్డ్ కంపెనీకే పరిమితం కాదని, అమెరికా వ్యాప్తంగా ప్లంబింగ్, ఎలక్ట్రికల్, ట్రక్కింగ్ వంటి రంగాల్లో పది లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దశాబ్దాలుగా మన సమాజం డిగ్రీలు, డెస్క్ ఉద్యోగాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, నైపుణ్యం ఆధారిత శ్రామిక శక్తిని విస్మరించిందని మహీంద్రా విశ్లేషించారు. నైపుణ్యం, అనుభవం, నేర్పు అవసరమైన ఈ పనులను ఏఐ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రపంచాన్ని నిర్మించే, నడిపించే, మరమ్మతులు చేసే నైపుణ్యం ఉన్నవారే 'ఏఐ యుగంలో' అతిపెద్ద విజేతలుగా నిలుస్తారని ఆయన జోస్యం చెప్పారు. నైపుణ్యం, కొరత కారణంగా కార్మికులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, ఇది హింస ద్వారా కాకుండా నైపుణ్యం ద్వారా వచ్చే విప్లవమని కార్ల్ మార్క్స్ కూడా ఊహించి ఉండరంటూ తన పోస్ట్‌ను ముగించారు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో 'బ్లూ బుక్'..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజినీర్లు తమ అనుభవాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల అమలు సమయంలో ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా సూరత్‌లో నిర్మిస్తున్న స్టేషన్‌లో ఇంజినీర్లు, ఇతర సిబ్బందితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పనుల పురోగతిని ఆరా తీశారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పొందిన -మిగతా 2లో

## చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే పెట్టుబడుల వెల్లువ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 17)

సీఐఐ సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 5 వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు విజనరీ నాయకత్వంపై నమ్మకంతోనే పెట్టుబడులు వెల్లువెత్తాయన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## సౌదీ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై (Bus Accident in Saudi Ara

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. రియాద్‌లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ కావాల్సిన సహాయం అందిస్తున్నాయని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం -మిగతా 2లో

## సౌదీ బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 17)

సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పవన్ కల్యాణ్, లోకేశ్ సంతాపం**

సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై -మిగతా 2లో

## సౌదీ బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 17)

సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి -మిగతా 2లో

## సౌదీ రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబంలో 18 మంది మృతి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధితకుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని -మిగతా 2లో

## సీఎం మార్పు ప్రచారం వేళ.. ఢిల్లీలో సిద్ధూ-డీకే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

కర్ణాటకలో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. నవంబర్‌లో ఆ మార్పు ఉండొచ్చన్న వార్తలు ఆగడం లేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఢిల్లీలో కనిపించారు. వారిద్దరూ దేశ రాజధానిలోని కర్ణాటక భవన్‌కు వెళ్లారు.

బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కర్ణాటక రాజకీయాల్లో మార్పులు, చేర్పులు ఉంటాయని మొదటి నుంచి ప్రచారం జరుగుతోంది. పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో సిద్ధు భేటీ అయ్యారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా తానే పూర్తి కాలం కొనసాగేందుకు అవకాశం ఇవ్వాలని పరోక్షంగా అధిష్ఠానాన్ని కోరిన సిద్ధరామయ్య.. తదుపరి (2028) ఎన్నికలకు శివకుమార్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదిద్దామని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ అధిష్ఠానం తనను ఏ విషయమైనా అడిగేంత వరకు మౌనంగా ఉండాలని శివకుమార్ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. కర్ణాటక మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సిద్ధరామయ్య భేటీ కానున్నారు. ఖర్గే నివాసంలో వీరు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. క్యాబినెట్ విస్తరణపైనే ఆయన చర్చిస్తారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, ఆదివారం డీకే, ఖర్గే భేటీ అయ్యారు. "పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు సమావేశం కావడం సర్వసాధారణం. ఇందులో కొత్తేమీ లేదు. -మిగతా 2లో

## 'ఉక్కు మహిళ'కు ఊహించని శిక్ష.. షేక్ హసీనా ప్రస్థానం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 17)

తన మద్దతుదారులకు ఆమె ఒక ఆధునిక, అభివృద్ధి చెందుతున్న బంగ్లాదేశ్ నిర్మాత. విమర్శకులకు మాత్రం.. అధికార దాహంతో ఉన్న నిరంకుశ నాయకురాలు. ఆమే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా . దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించడం గమనార్హం.



**విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా..**

నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయంలోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో -మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందుకే ఓడిపోయాం

### అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించినందువల్లే ఓడిపోయామన్న ఈటల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 17)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఓటమిపై ఆ పార్టీ నేత, ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం వల్లే ఓటమి చెందామని ఆయన అభిప్రాయపడ్డారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ గత ఆరు నెలలుగా ఎన్నికల కార్యాచరణను ప్రారంభించాయని అన్నారు. ఉప ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన బీజేపీ పని అయిపోయినట్లుగా మాట్లాడటం సరికాదని ఆయన పేర్కొన్నారు.



హుజూరాబాద్, దుబ్బాక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయినప్పటికీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 ఉప ఎన్నికలు జరగగా, 7 స్థానాల్లో అధికార పార్టీ గెలవగా, రెండింట్లో బీజేపీ గెలిచిందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బులు, చీరలు పంపిణీ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికార -మిగతా 2లో

## మద్దతు ధరల ప్రకటన పోస్టర్స్ ఆవిష్కరణ
## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ వాల్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటన పై రూపొందించిన వాల్ పోస్టర్స్ ను సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, మార్కెటింగ్ శాఖ ఎడి వరలక్ష్మి, వ్యవసాయశాఖ జేడి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారథి, కళావతి, మార్క్‌ఫెడ్ డిఎం హరి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగానే నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 17)
పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగానే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. మిషన్ వాత్సల్య పథకం కింద దత్తత ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి నవంబర్ మాసంలో దత్తత మాసోత్సవాలు జరుగుతాయన్నారు. గతంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ద్వారా దత్తత నిర్వహిస్తుండగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడిచే కారా ద్వారా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. చెత్త కుండీలు, చెత్త కుప్పలు, కాల్వలు, చిల్ల చెట్ల వద్ద పడవేసిన అనాధ శిశువులను శిశు గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. వారిని దత్తత ఇవ్వడానికి కారా ద్వారా ప్రక్రియ చేపడతామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, ఆర్డీవో గ్లోరియా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ పి డి రాధా మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 17)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా పెద్దారవీడు మండల డిప్యూటీ ఎంపిడిఓ వి శ్రీనివాస్ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు నెల్లూరు జిల్లా ఉదయగిరి డిప్యూటీ ఎంపీడీవో ఎస్ మోహన్‌రావు, పెద్దారవీడు మాజీ నవోదయ స్కూలు బోర్డు మెంబర్, జిల్లా టెలికం అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు గొట్టం శ్రీనివాస్‌రెడ్డిలు కూడా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి
### మరియదాసు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 17)
ఆవాస్ 2.0 సర్వేలో భాగంగా ప్రతి గ్రామంలో జరుగుతున్న ఈ యొక్క సర్వేను ప్రతి ఒక్క లబ్ధి దారుడు వినియోగించుకొని తమ యొక్క సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసు తెలియజేశారు. ఈ సర్వేలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా దళారులు మాటలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని లబ్ధిదారులను కోరడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి పేజీ తరువాయి

## బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో 'బ్లూ బుక్'..

అనుభవాలను నమోదు చేసి, 'బ్లూ బుక్'లా సంకలనం చేస్తే.. భవిష్యత్తులో పెద్దఎత్తున ఈ తరహా ప్రాజెక్టులను తీసుకొచ్చే విషయంలో దేశం నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్లగలదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. భారత్ పదేపదే ప్రయోగాలు చేయకుండా.. గత నమూనాల నుంచి నేర్చుకున్న విషయాలను ప్రతిబింబించాలన్నారు. ఈ ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముందుకు సాగుతోందని ప్రధాని మోదీకి సిబ్బంది తెలిపారని ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.బిజీ బిజీగా ఇస్రో.. చంద్రయాన్, గగన్‌యాన్‌లపై కీలక అప్‌డేట్"సూరత్‌లో నిర్మాణంలో ఉన్న బుల్లెట్ రైలు స్టేషన్‌ను సందర్శించాను. ముంబయి- అహ్మదాబాద్ హై స్పీడ్ రైలు కారిడార్ పురోగతిని సమీక్షించాను. దేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై పనిచేస్తున్న బృందంతో సంభాషించే అవకాశం లభించింది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని వెంట రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నారు.

## సౌదీ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.
యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 45 మంది సజీవ దహనమయ్యారు.

**మరిన్ని వివరాలు సేకరిస్తున్నాం: కిరణ్ రిజిజు**

సౌదీ అరేబియాలోని మదీనా-మక్కా హైవేపై జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో భారతీయ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా బాధించింది. మన రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం. వారు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. సాధ్యమైన అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ఈ కష్ట సమయంలో దేవుడి వారికి ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

## సౌదీ బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

## సౌదీ బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబానికి ఇద్దరు చొప్పున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## సీఎం మార్పు ప్రచారం వేళ.. దిల్లీలో సిద్ధూ-డీకే

పార్టీకి సంబంధించిన అంశాలనే మాట్లాడుకున్నాం" అని ఊహాగానాలను డీకే తోసిపుచ్చారు. ఒకవేళ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపితే.. సిద్ధరామయ్య పూర్తికాలం సీఎంగా కొనసాగేందుకు అనుమతి లభించినట్లేనని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ముఖ్యమంత్రి స్థానాన్ని డీకేకు అప్పగించినా, అప్పగించకపోయినా, కర్ణాటకలో మధ్యంతర ఎన్నికలు వస్తాయని విపక్ష నేత ఆర్.అశోక్ ధీమా వ్యక్తం చేశారు. ముందుగా చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసేందుకు సిద్ధరామయ్య సుముఖంగా లేకపోవడంతో డీకే శివకుమార్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్నారు. సిద్ధును పీఠం నుంచి తప్పించడం తేలికైన విషయం కాదన్నారు.మోదీతో భేటీ కానున్న సిద్ధరామయ్య.. దిల్లీలో ఉన్న సిద్ధరామయ్య ప్రధాని మోదీతో కూడా భేటీ కానున్నారు. చెరకు రైతుల సమస్యలు, రాష్ట్ర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందుకే ఓడిపోయాం

దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శించారు.హైదరాబాద్‌లో పాలనా వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని అన్నారు. నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా చేపట్టాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నగర సమస్యలను విన్నవిస్తానని అన్నారు. ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లను కూల్చకుండా చూడాలని కోరతానని అన్నారు.

## సౌదీ రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబంలో 18 మంది మృతి

హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు. మరోవైపు నసీరుద్దీన్ ఇంటి వద్ద రోధనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రమాదంలో.. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు.
సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

## 'ఉక్కు మహిళ'కు ఊహించని శిక్ష.. షేక్ హసీనా ప్రస్థానం

అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు.

**కుటుంబ సభ్యులంతా హత్య**

1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

**తిరుగులేని నాయకురాలిగా**

దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరినీ '%ఔబిశిశిజిరిదీవీ ఔలివీతిలీరీ%' అని వ్యవహరిస్తుంటారు. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు.

**అభివృద్ధి.. ఆరోపణలు**

ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి.

**విద్యార్థుల నిరసనలతో పతనం**

2024లో స్వాతంత్ర్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా (%ఐనీలిరిదినీ ఇబిరీరిదీబి%) పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది.

**తీవ్ర ఆరోపణలు.. మరణ శిక్ష**

అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (%ఃుఊ%)'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది.

**బంగ్లా భవిష్యత్తుపై మథనం**

తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు.

## జిల్లా స్థాయి అధికారి నుండి కింది సిబ్బంది వరకు అందరు ఐడీ కార్డు వేసుకోవాలి

### పని దినాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విజిటింగ్ అవర్స్ ఉంటుంది
### ప్రతి కార్యాలయంలో విజిటింగ్ అవర్స్ నిర్వహించాలి
### అధికారులు చిత్తశుద్ధి, బాధ్యతగా సంతోషంగా పని చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 17)
రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కరోజు పర్యటన నిమిత్తం రాష్ట్ర గవర్నర్ ఆదివారం జిల్లా కు రావడం జరిగింది. గవర్నర్ పర్యటనను ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయి అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరు కూడా ఐడి కార్డ్ (గుర్తింపు కార్డు) వేసుకోవాలని, ఐడి కార్డు ఉండడం వల్ల అధికారులను గుర్తించడం జరుగుతుందన్నారు. పని దినాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ నందు విజిటింగ్ అవర్స్ ఉంటుందని, అప్పుడు ప్రజలు గాని అధికారులు గాని వచ్చి జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలు చెప్పుకోవచ్చునని తెలిపారు. అలాగే ప్రతి కార్యాలయంలోను ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విజిటింగ్ అవర్స్‌ను నిర్వహించాలని అప్పుడు జిల్లా అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అధికారులందరు చిత్తశుద్ధితో, బాధ్యతగాను సంతోషంగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, డ్వామా పి డి విజయలక్ష్మి, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ పి డి రాధ మాధవి, బిసి సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, జిల్లా మార్క్‌ఫెడ్ డి యం కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్** 4

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

## ప్రతి కార్యకర్తకు తోడుంటా తన కుటుంబాన్ని ఇదే విధంగా ఆదరించండి

- వనరులు తక్కువగా ఉన్నందునే అందరికీ న్యాయం చేయలేకపోతున్నా
- మార్కాపురం జిల్లా సాధిస్తే తన జన్మ ధన్యం
- తాను అక్రమంగా సంపాదించలేదు...
- ఆస్తులు కూడబెట్టలేదు
- ప్రతిపక్షాలు సైతం తాను చేస్తున్న పనులను అభినందిస్తున్నారు...
- సొంత పార్టీ నేతలు మాత్రం మౌనం
- పుట్టకతోనే తన తండ్రి గోల్డెన్ స్పూన్‌తో చూశాడు
- కానీ నేను నా పిల్లలకు ఇంట్లో ఏసీ కూడ వేయనివ్వలేదు
- వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి ప్రారంభం వరకు రాజకీయాల్లో కొనసాగుతున్నా
- జన్మదిన వేడుకల్లో భావోద్వేగంగా ప్రసంగించిన ఎమ్మెల్యే కందుల
- వైభవంగా జిల్లా, మండల, వార్డు కమిటీల ప్రమాణస్వీకారం





**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 17)**

ప్రతి కార్యకర్తకు అనుక్షణం తోడుంటానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆయన స్వగృహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, అనుబంధ సంఘాల చేత ప్రమాణస్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడే. నాలో ప్రాణం ఉన్నంత వరకు కార్యకర్తల కోసమే జీవిస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టించి పని చేసి 100 శాతం స్ట్రైక్ రేటుతో ప్రతి ఎన్నిక గెలవాలని, అందుకు ఇప్పటి నుండే కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికల సమయంలో నారాయణరెడ్డి బాగా సంపాదించారని మీరే చెబుతారు ఎన్నికల అనంతరం పాపం నారాయణరెడ్డి ఏమీ సంపాదించలేకపోయాడని చెబుతున్నారన్నారు. ప్రజల సమక్షంలో నేను చెబుతున్నా తాను ఇప్పటి వరకూ ఏమీ సంపాదించలేదు. తాను పుట్టినపుడు తన తండ్రి ఇంట్లో అందరికన్నా తనను గోల్డెన్ స్పూన్‌లో పెంచాడన్నారు. కానీ నేను మాత్రం నా బిడ్డలను అలా చూడలేకపోయానన్నారు. ఒక మూడు సంవత్సరాల పాటు ఇంట్లో ఏసి వేస్తే కరెంటు బిల్లు కట్టలేనని చెప్పి వారిని ఏసి కూడా వేయనీయని పరిస్థితులు అనుభవించానన్నారు. గడిచిన ఎన్నికల్లో తన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేశారన్నారు. అందరికీ న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. వనరులు తక్కువగా ఉన్నందున అందరికీ సర్దుబాటు చేయడం కొంత ఇబ్బందిగా ఉంది తప్ప నేను ఎవరికి ఏ ఒక్కడికి మాత్రమే పనులు అప్పజెప్పలేదన్నారు. ఒక వ్యక్తికి ఒక పని చేసిన తర్వాత మరో పని చేయడం లేదని స్పష్టం చేశారు. తన పైన లేనిపోని ప్రచారాలు తప్ప వాస్తవాలు లేవన్నారు. వైసీపీ నేతలు సైతం తాను చేస్తున్న పనులైన మార్కాపురం జిల్లా సాధన, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి వంటి బృహత్తర కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజల గుండెల్లో నారాయణరెడ్డి నిలుస్తాడని వారి నోట తాను స్వయంగా విన్నానని, కానీ మన పార్టీ నేతలు ఆ విధంగా తాను చేస్తున్న అభివృద్ధి, మార్కాపురం జిల్లా సాధన, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి వంటి విషయాలు ప్రజలకు తెలియజేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. కుటుంబం అన్నాకా అలకలు సహజమని, వాటిని కూర్చుని చర్చించుకుని సవరించుకోవాలన్నారు. కోపంలో తాను కొంచం నాయకులు పైన చిరాకుపడినా తర్వాత మీరు రావడమో లేక తాను పిలిపించుకుని మాట్లాడడమో చేస్తున్నాను తప్ప ఎవరినీ దూరం చేసుకోవాలనుకోవడం లేదన్నారు. 25 సంవత్సరాలుగా ఆదరిస్తున్న తన కుటుంబాన్ని అదే విధమైన ఆదరణ చూపాలని ఆయన భావోద్వేగంతో వేడుకున్నారు....అనంతరం నియోజకవర్గంలోని గ్రామాల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు పోటీ పడ్డారు. నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు సైతం విచ్చేసి ఎమ్మెల్యేకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత పై మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 17)**

కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, ఇతర సమస్యలు పై ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆర్యోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సోమవారం కలసి వినతిపత్రం అందజేశారు. డయాలసిస్ సెంటర్ కు నూతన భవనం కేటాయించినందుకు ఎమ్మెల్యే ఉగ్రకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇస్తే రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు

- లబ్ధిదారులకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్లనూ నాశనం చేశారు
- 25 ఏళ్లు వెనక్కెళ్లిన ఆంధ్రాను పునర్నిమిస్తున్నాం
- మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 17)**

అభివృద్ధి చేస్తారని నమ్మిన ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మిగిల్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణతో కలిసి అద్దంకిలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ద్వారకా నగర్ లో రూ.4.60 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అద్దంకి టౌన్ మొండితోక పాలెంలో రూ.7.25 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువలను మంత్రులు ప్రారంభించారు. అదే విధంగా అద్దంకి టౌన్ లోని పసుమర్తి పాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు.

అద్దంకి జూనియర్ కళాశాలలో రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత అదే కళాశాలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నెడ్ క్యాప్, అసిస్ట్ సేవా సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి కుమార్ లు విద్యార్థులకు అందించారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ఆరోపించారు. పేదలకు అందించాల్సిన టిడ్కో ఇళ్లపైనా పగబట్టాడని వాపోయారు. 90 శాతం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన వేలాది టిడ్కో ఇళ్లను కూడా వారికి అందించకుండా నాశనం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. వీటిని మళ్లా పునరుద్ధరించడానికి రూ.50 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వ దెబ్బతో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లా పునర్నిమిస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రజల మంచిని కోరే కూటమి ప్రభుత్వం వచ్చిందని చెప్పారు. (తరువాయి 4లో...)



## విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు

**వీటి ద్వారా జిల్లాలో 5 వేల మందికి పైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 17)**

విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు, 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సోమవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖలో జరిగిన సీఐఐ సదస్సు ద్వారా 614 ఎంవోయూలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు,16 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయి. అందులో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులతో 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్

## ఆకలి తీరుస్తూ ఆదరణ చాటిన స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 17)**
కనిగిరిలో స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజున స్నేహహస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ, "ప్రతి సోమవారం గర్భిణీలు, బాలింతలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తాం. ఆకలితో ఉన్న పేదవారికి,ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్,అక్బర్ వలి,గౌస్, కోటి, ఖాసీం పీరా, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో వైసీపీ నాయకులు నిరసన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
హిందూపురంలో వైసీపీ కార్యాలయంలో జరిగిన దాడిని నిరసిస్తూ ఒంగోలులో వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ ఆదేశాల మేరకు ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో హెూటల్ కొలాస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి నాయకులు కార్యకర్తలు మతిభ్రమించి వ్యవహరిస్తున్నారని చుండూరి రవిబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో దాడులే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, దుంప చెంచురెడ్డి, కెవి రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, దుంప రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 17)**
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. అనంతరం మానసిక ఆనందం కోసం వారికి వివిధ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.

# ఒక్క అవకాశం ఇస్తే రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు





**అద్దంకి అభివృద్ధికి మంత్రి నారాయణ బాసట...**

అద్దంకి అభివృద్ధికి మున్సిపల్ మంత్రి నారాయణ అన్ని విధాలా సహకరిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించడంలో పూర్తి సహకారం అందించినట్లు స్పష్టం చేశారు. అవసరమైతే ఇంకా ఇస్తామని హామీ ఇచ్చారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. స్వయంగా స్కూల్స్ ఉన్న మంత్రి నారాయణ, ప్రభుత్వ పాఠశాలలను దత్తతకు తీసుకుని వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం గొప్ప విషయం అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో అద్దంకిలో విద్యుత్ కష్టాలు, లో ఓల్టేజ్ సమస్యలు ఉండవన్నారు. అద్దంకి పరిధిలోనే సుమారు 1800 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 60 విద్యార్థులకు పది రోజుల్లో ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నూతన బైపాస్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అదే విధంగా చెరువుకట్ట అభివృద్ధి చేస్తామని చెప్పారు. చెరువుకట్ట నిర్వాసితులకు ఒక్కొక్కరికీ రెండు సెంట్ల స్థలానికి సంబంధించిన పట్టాలు అందించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**అద్దంకి తాగునీటి పరిష్కారానికి రూ.110 కోట్లు మంత్రి నారాయణ**

అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ ప్రకటించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా అద్దంకి చెరువు అభివృద్ధికి కూడా రూ.6 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బైపాస్ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్త కుప్పల్ని తొలగించామని, త్వరలోనే అన్నింటినీ తొలగిస్తామని ప్రకటించారు. పేద ప్రజల కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కందుల కుటుంబం పై ప్రచురించిన "అలుపెరుగని ఆలుమగలు" కథనాన్ని ఫోటో ఫ్రేమ్‌గా తయారు చేయించి అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు

కానీ 20 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.

# అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకం





### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 17)**
అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన అర్జీదారులకు రెడ్ క్రాస్, కలెక్టరేట్ ద్వారా కలిసి ఉచితంగా భోజనం అందిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 180 అర్జీలు రాగా, వారితో పాటు వచ్చిన ఇద్దరు, ముగ్గురికి భోజనం అందించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కలెక్టరేట్ నుండి అందిస్తున్న ఆర్థిక సహాయం ద్వారానే రెడ్ క్రాస్ సమస్త ఉచిత భోజనాన్ని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహిస్తున్నామన్నారు. భోజన పదార్థాలను పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా అంటూ భోజనం చేస్తున్న అర్జీదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చాలినంత వడ్డిస్తున్నారా, అన్నం, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు. ఏ ప్రాంతాల నుంచి అర్జీ ఇవ్వడానికి వచ్చారు అంటూ పలువురుని అడిగి తెలుసుకున్నారు. వడ్డిస్తున్న ఆహార నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. అక్షయపాత్ర నుంచి తెప్పించిన నాణ్యమైన, రుచిగల ఆహారాన్ని అర్జీదారులకు ఇస్తున్నామని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి ఆదివారం 300 నుంచి 400 మంది వరకు ఉచితంగా భోజనం పెడుతున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రజల కోసం రెడ్ క్రాస్ సంస్థ ముమ్ముందు ఇలానే పని చేయాలని కలెక్టర్ సూచించారు.

**కడుపునిండా భోజనం పెట్టారయ్యా..**
**సంసోను, కారుమూరివారిపాలెం గ్రామం, చుండూరు మండలం**

స్థలం సమస్య చెప్పుకోవడానికి చుండూరు నుంచి వచ్చాము. అర్జీ ఇచ్చి వెళ్దామని అనుకున్నాను. నాకు షుగర్ ఉంది. ఆకలి వేసి ఒళ్లంతా చెమటలు పట్టాయి. ఉచిత భోజనం ఉంది, తిని వెళ్ళండి అని రెడ్‌క్రాస్ వాళ్ళు చెప్పారు. వెంటనే అక్కడికి వచ్చి అన్నం పెట్టించుకుని తిన్నాను. కడుపునిండా పెట్టారు. బాగా రుచిగా ఉంది. మీరు చల్లగా ఉండాలని కలెక్టర్ దీవించారు.

**భోజనం బాగుందయ్యా..**
**ఏసు కుమారి, చుండూరు మండలం**

మా పొలం సమస్య చెప్పుకోవడానికి వచ్చాను. అర్జీ ఇచ్చాక ఇంటికి వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. హెూటల్ కి వెళ్తే బోలెడని డబ్బులు అవుతాయి. ఏం చేయాలో తోచిన పరిస్థితులు. ఎక్కడ భోజనం చేయండి అని కలెక్టరేట్ సిబ్బంది చెప్పారు.





భోజనం చాలా బాగుంది. రూపాయల లేకుండానే ఉచితంగా భోజనం పెట్టారు. ఇది ఎంతో బాగుంది.

**చాలా రుచిగా ఉంది....**
**గంగాధర్, కర్లపాలెం**

అర్జీ ఇవ్వడానికి వచ్చే పేదలందరికీ ఉచితంగా భోజనం పెట్టడం చాలా బాగుంది. ఉచిత ఆహారమైనప్పటికీ అన్నం కూరలు అన్ని చాలా రుచిగా ఉన్నాయి. పేదలను కనికరించడం సంతోషంగా అనిపించింది.

**అన్ని ఉచితంగానే**
**కొప్పు వెంకటేశ్వరరావు, నగరం మండలం**

అర్జీ ఇవ్వడానికి వస్తే ఉచితంగానే భోజనం పెట్టారు. చాలా రుచిగా ఉంది ఇంట్లో తిన్నట్టుగానే తృప్తిగా తిన్నాను. భోజన పదార్థాలన్నీ ఉచితంగానే అందించారు. చాలా సంతోషంగా ఉంది. కలెక్టర్ నూరేళ్లు చల్లగా ఉండాలి. ఆయన వెంట రెడ్ క్రాస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పెన్షన్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి

## ఏపీ ఆర్ పిఏ ప్రకాశం జిల్లా శాఖ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
ప్రకాశం భవనం వద్ద ఏపీఆర్‌పీఏ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు జి శేషయ్య అధ్యక్షత వహించారు. ముందుగా సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు నిరసన కార్యక్రమం యొక్క ఉద్దేశాల్ని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9000 డిఎతో కలిపి చెల్లించాలని ,ఈపీఎఫ్ పెన్షన్ దారులకు హయ్యర్ పెన్షన్ అందరికీ వర్తింప చేయాలని మరియు రైల్వేలో సీనియర్ సిటిజన్స్‌కి ప్రయాణ రాయితీని పునర్ధించాలని సిహెచ్ రాంబాబు తెలియజేశారు. అనంతరం సంఘ గౌరవాధ్యక్షులు ఏవీ పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు కమిటీని వెంటనే నియమించి ప్రకటించాలని, డిఏ బకాయిలను పెన్షన్ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా గౌరవ సలహాదారు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లు కేంద్ర ప్రభుత్వ, ఈపీఎఫ్ పెన్షనర్లుగా, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్‌గా రకరకాలుగా విభజించబడినారన్నారు. అలాగే పెన్షన్ లేకుండా 30 సంవత్సరాలు సర్వీస్ చేసి రిటైర్డ్ అయినటువంటి రకరకాల రంగాలకు చెందిన కార్మికులు ఉద్యోగులు ఉన్నారని వీరందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి సంఘాన్ని బలోపేతం చేసినప్పుడే పెన్షనర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు నాగేశ్వరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా క్షీణించిందో దానికి కేంద్ర ప్రభుత్వ విధానాలు ఏ విధంగా దోహదం చేశాయో



సవివరంగా తెలియజేశారు .బ్యాంకు రిటైర్డ్‌స్ సంఘ నాయకులు రాజేశ్వరరావు, రత్నం, వెలిది పార్థసారథి తదితరులు బ్యాంకు పెన్షనర్ల సమస్యలను సోదాహరణంగా వివరించారు. బ్యాంకులో పనిచేసే రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే నాటికి ఉన్నటువంటి మూల వేతనం ఇక పెరగదని దానిపైన మాత్రం డిఏ చెల్లిస్తుంటారని ఆ విధంగా ఈనాడు 10 వేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్న బ్యాంకు అధికారులు కూడా ఉండటం శోచనీయం అని తెలియజేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా శాఖా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంయుక్త కార్యాచరణగా కార్యక్రమాలు నిర్వహించాలని అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివస్తాయని తెలియజేశారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు రావు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న రకరకాల సమస్యలను వివరించారు. ఈపీఎఫ్ పెన్షన్ దారులకు పెన్షన్ రూ.1,000ల నుంచి రూ.5,000ల వరకు మాత్రమే వస్తోందని ఇటువంటి అతి తక్కువ పెన్షన్తో ఏ విధముగా మనుగడ సాగించాలని ఆయన ప్రశ్నించారు. ఈపీఎఫ్ పెన్షన్ దాన్లో నిల్వ చేసుకున్న రూ.10 లక్షల కోట్ల ధనం నుండి వడ్డీ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి వస్తున్న రూ.71 వేల కోట్ల రూపాయల్లో ఈపీఎఫ్ పెన్షన్ దారులకు చెల్లిస్తున్నది 23 వేల కోట్ల రూపాయలు మాత్రమే. మొత్తం వడ్డీ డబ్బులు ఈపీఎఫ్ పెన్షన్ దారులకు చెల్లిస్తే కనీస పెన్షన్ రూ.9,000లు, డీఏని చెల్లించవచ్చునని, కానీ ఆ సొమ్మును కూడా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ దారులకు చెల్లించకుండా షేర్ మార్కెట్లో పెడుతోందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రమేష్, సంఘ నాయకులు జి పిచ్చయ్య, రెవిన్యూ సంఘ నాయకులు పి పేరయ్య, ఏపీఆర్పీఏ నాయకులు ధూళిపాల వెంకటేశ్వర్లు, సిహెచ్ లక్ష్మీనారాయణ, కే దేవదానం, జి నరసయ్య, జి రాఘవరావు, జి వెంకటరామయ్య, శీలం సుబ్బారావు, దానం, నారాయణ, మాలకొండరెడ్డి, కే కృష్ణమూర్తి, కే నారాయణ, బి మోహన్‌రావు, డి శ్రీనివాసులు, కే సంజీవరావు, బి రమణయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం సుబ్బారావు వందన సమర్పణతో ఈ నిరసన కార్యక్రమం ముగిసింది.

# కుష్టు వ్యాధి పై అవగాహన సర్వే





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 17)
కుష్టు వ్యాధి పై స్థానిక సచివాలయంలో సోమవారం డాక్టర్ రవికిరణ్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామాలలో కుష్టు వ్యాధిపై అవగాహన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించి వారికి మందులు అందించడానికి సర్వే కొనసాగుతుందని అన్నారు. చర్మంపై తెలుపు ఎరుపు లేదా రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దు బారి మచ్చలు ఉండటం, చెవులు పై బొడిపెలు కలిగి ఉండటం, నరాలలో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం సెంటర్లో మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత టెట్ కోచింగను సద్వినియోగం చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 17)
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ వారు నిర్వహించే 30 రోజుల ఉచిత టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ పరీక్షకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థులకు ఈ శిక్షణ బహుళ ప్రయోజనకరంగా ఉంటుందనీ, మైనారిటీ విద్యార్థులకు ఉర్దూ, తెలుగు మాధ్యమాలలో శిక్షణ ఇస్తారని ఎంఈవో తెలిపారు. వివరాలకు పఠాన్ ఖాన్ 9492716638 నంబరును సంప్రదించాలన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పాఠశాలలో చిన్నారులకు అన్నదాన కార్యక్రమం చేసిన పట్టణ తెలుగు యువత అధ్యక్షులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)
మానసిక వికలాంగులు, దివ్యాంగులకు అన్నదానం చేయడం ఓ గొప్ప వరం అని పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సెంటర్‌లో 30 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ముందుగా కటౌట్‌కు భారీ పూలమాల వేసి అనంతరం మార్కాపురం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పొదిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలో చిన్నారులకు కార్తీక మాసం సందర్భంగా పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు స్వయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ భవిత పాఠశాలలో చిన్నారులకు ఏ ఇబ్బంది వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ అన్నదాన, కేక్ కటింగ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.













# ఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభ




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 17)
మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామపంచాయతీ నందు ఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభ నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి గ్రామంలో చర్చించారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, సర్పంచ్, ఈజిఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తర్లుపాడు మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా దొండపాటి శ్యాం ప్రతాప్‌రాజు




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 17)
దొండపాటి శ్యాం ప్రతాప్ రాజు తర్లుపాడు మండల ఐటీడీపీ అధ్యక్షులుగా మూడోసారి నియమితులయ్యారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# అక్రమ విద్యుత్ పై విజిలెన్స్ బృందాలు తనిఖీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 17)
అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు హైమావతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కట్టా వెంకటేశ్వర్లు ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలో 32 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టిన అనేక రకాల కేసులు నమోదు చేయడమే కాకుండా 5 లక్షల 43 వేలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు ఈఈ టి హైమావతి మాట్లాడుతూ మీటర్ ఉండి విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న 11 మందికి రూ.40 వేలు, అనుమతి కన్నా అధిక కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఒక్కొక్కరికి రూ.5,000లు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 26 మందికి రూ.4,98,000 వెరసి 38 మందికి రూ.5.43 లక్షల అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ వాడకం సామాజిక నేరం, విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. అక్రమ విద్యుత్ వాడకం కు సంబంధించిన ఫిర్యాదులను 9440812358, 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని, వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి యుగంధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగరాయకొండ, సాయి బాబు, ఉలవపాడు సత్యనారాయణ, మీరావలి, ఉలవపాడు, కందుకూరు, సింగరాయకొండ సబ్ డివిజన్‌కు సంబంధించిన ఇతర విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు నగర విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్షులుగా మానేపల్లి గోవిందచారి ఏకగ్రీవంగా ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
ఒంగోలు నగర విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్షులుగా మానేపల్లి గోవిందచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు కాఫీ బార్ వెనుక ఉన్న విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో మానేపల్లి గోవిందచారిని నగర కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి కందుకూరి దక్షిణామూర్తి, కోశాధికారి కొత్తపల్లి సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడ కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిసేటి నాగబ్రహ్మం, అధికార ప్రతినిధి సత్తెనపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు పూసపాటి నాగేంద్ర, సాయిబాబు, చోడ నాగరాజు, కందుకూరి మాధవాచారి, చింతలపూడి వీర బ్రహ్మాచారి, కార్యదర్శులు కొండేపి శంకర్, వల్లూరి మహేష్, పూసపాటి నరసింహారావు, పొతకమూరి శ్రీనివాసులు, కందుర్తి ఆంజనేయులు, కమిటీ సభ్యులు జంపని శ్రీనివాసరావు, అల్లూరి మారుతి, శేష బ్రహ్మం, మచ్చ సుబ్బయ్య, శిరమని సుధాకర్, ఇంకొల్లు మధుసూదనాచారి, నందిపాటి వెంకటేష్, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పీఎస్ బాబు కళ్యాణమండపం కమిటీ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, సోడా శ్రీనివాసరావు, మంచా బాబు, మానేపల్లి గోవిందచారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సోదరులకు 21వ విడత నిధులు విడుదల

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు,నవంబర్ 17)
బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పీఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా 21వ విడత నిధులు రూ.20,500 కోట్లు సుమారు 9.7 కోట్ల మంది రైతుల ఖాతాలలో నేరుగా జమ చేసి వారి సందేశాన్ని రైతులకు తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరులో మద్యాహ్నాం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించబడును. కనుక రైతులు, రైతు మహిళలు, ఒత్సాహికులు, యువత, డీలర్లు అందరూ బుధవారం మధ్యాహ్నాం కెవికే కందుకూరుకు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా మనవి. ఈ కార్యక్రమంలో రైతు శాస్త్రవేత్తల ముఖాముఖి నిర్వహించి వివిధ పంటలలో రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో చూడడానికి పీఎం ఇండియా వెబ్‌కాస్ట్.నిక్.ఇన్ లింక్‌ను ఉపయోగించుకోవాలన్నారు.

# భర్త ఇంటి ముందు ధర్నా చేపట్టిన శైలజ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

ఒంగోలు పట్టణం రాజీవ్ నగర్ ఎన్‌బీకే రెసిడెన్షియల్ వద్ద వేలూరీ శైలజ బంధువులతో కలిసి తన భర్త ఇంటి ముందు సోమవారం ధర్నా చేపట్టింది. 20 సంవత్సరాల క్రితం వేలూరి శైలజ అనే ఆమెను సుధాకర్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. వాళ్ళకి పిల్లలు జన్మించడం జరిగింది. తన భర్త మానసికంగా చెడు వ్యసనాలకు బానిసై తనను అనేక ఇబ్బందులకు గురిచేశాడన్నారు. తన భర్త, తనకు తన భార్య వద్దని కోర్టులో విడాకులకు దరఖాస్తు చేయగా కోర్టు వారు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. మూడు నెలల క్రితం కోర్టు తీర్పు ఇచ్చినా ఇప్పటి వరకు తన భర్త తనను ఇంటికి తీసుకుని వెళ్లకుండా, తన బిడ్డలను చూపించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. దయచేసి తనకు న్యాయం చేసి తను, తన బిడ్డలను తన భర్త దగ్గరకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# వైయస్సార్ కాలనీలో పైపులైన్లు, కాలువలు మరమ్మత్తులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

తొమ్మిదో డివిజన్ పరిధిలో వైయస్సార్ కాలనీలో పైపులైన్లు కాలువలు మరమ్మత్తులు జరుగుతున్న క్రమంలో వైయస్సార్ కాలనీ మొదలు ఎన్టీఆర్ కాలనీ కొప్పోలు వరకు గత ఏడు రోజులుగా పైగా మంచినీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులు మునిసిపల్ ట్యాంకర్ల ద్వారా కాలనీలో నీటిని సరఫరా చేస్తున్నారు. కాలనీ వాసులతోటి నగర మేయర్ గంగాడ సుజాత, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్ మాట్లాడారు. సరిపడే విధంగా నీటిని అందిస్తామని తెలిపారు. సోమవారం సుమారు 130పైగా ట్యాంకర్ల వరకు నీటిని కాలనీలో, కొప్పోలు వరకు సరఫరా చేసామని అధికారులు తెలిపారు.

# మూడోసారి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఉడుముల చిన్నపరెడ్డి ప్రమాణ స్వీకారం

## ఎమ్మెల్యే కందుల, మండల నాయకులు, ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలిపిన ఉడుముల





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 17)

తెలుగుదేశం పార్టీ పట్ల ప్రేమ, అభిమానం, పట్టుదల, క్రమశిక్షణ,సేవా తత్పరత, మండల ప్రజాసమస్యల పట్లమంచి అవగాహన కలిగిన వ్యక్తిగా, రాజకీయ చతురత కలిగిన ఉడుముల చిన్నపరెడ్డి మండలంలోని పోతలపాడు గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. ఈయన వ్యాపార నిమిత్తం ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలంలోని బల్లికురవ వద్ద గ్రానైట్ వ్యాపారం చేస్తూ జీవనం జరుపుతున్న ఈయనను గమనించిన మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు మేరకు పార్టీలో చేరి కందుల గెలుపు కొరకు తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేశాడు. ఈయన వ్యక్తిత్వం, నడవడికను, పట్టుదలను గమనించిన ఎమ్మెల్యే కందుల ఉడుముల చిన్నపరెడ్డిని పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. అనంతరం 2019లో మండల టిడిపి అధక్షుడిగా నియమించడం జరిగింది. దీంతో చిన్నపరెడ్డి తెలుగుదేశం పార్టీ తరపున మండల బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అంకిత భావంతో తన శక్తివంచన లేకుండా మండల యువకులతో, కార్యకర్తలతో, ప్రజలతో సత్సబంధాలు బాగా ఏర్పరచకొని, పార్టీ అధికారంలో ఉన్న, లేకున్నా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తరహాలో ఉడుముల కూడా మండల ప్రజల సమస్యలను తీర్చడంలో తన సొంత ఖర్చులతో సమస్యల పరిష్కార దిశగా తనకు తానే సాటిగా నిలిచాడు. దీంతో తెలుగుదేశం పార్టీ మండల నాయకుల, కార్యకర్తల, ప్రజల హృదయాలలో ఒక మంచి ప్రజా సమస్య పరిష్కార నాయకుడిగా స్థానం పొందాడు. ప్రస్తుతం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడిగా మూడవ సారి ఏకగ్రీవంగా మండల ప్రజల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులతో, క్లస్టర్ ఇంచార్జీల, యూనిట్ ఇన్చార్జీల, భూత్ ఇన్చార్జీల, గ్రామ కమిటీల, వార్డు కమిటీల, అనుబంధ సంఘాలతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగృహం వద్ద ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆపారమైన నమ్మకంతో మూడవ సారి మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నమ్మకం వమ్ము కాకుండా తనవంతు కృషి చేస్తా న న్నారు. తనకు సహకరించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిసహాయ సహకారాలు ఉన్నంత వరకు శక్తివంచన లేకుండా మండల ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అంకితభావంతో తమవంతు అహర్నిశలు కృషిచేస్తానన్నారు. నాఈ ఎంపిక మండల ప్రజలది అన్నారు. ఉడుముల మూడో సారి మండల టిడిపి పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజల చిత్తశుద్ధి కారణమన్నారు. దీంతో వారందరికీ హర్షాభి వందనాలు తెలియజేశారు.

# ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

స్పందన సమావేశమందిరంలో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవ కార్యక్రవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం నవంబర్ 17న జరుపుకుంటామన్నారు. ప్రతి గర్భిణీస్త్రీకి సకాలములో అన్ని సేవలు అందించి ప్రీమెచ్యూరిటీ మరణములను నివారింబీవలన్నారు. ఇది నెలలు నిండకుండా పుట్టిన శిశువులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది ప్రధాన ఉద్దేశ్యం నెలలు నిండకుండా పుట్టే శిశువుల ఆరోగ్యం, మనుగడ కోసం తగిన సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించడం అకాల శిశువులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వైకల్యాలు, అభివృద్ధిలో జాప్యాలను తగ్గించడం ముందస్తు జననాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవడం ముందస్తు శిశువులకు, వారి కుటుంబాలకు మద్దతు ఇవ్వడం. ప్రతి గర్భిణీస్త్రీకి ఎయన్‌యమ్ వద్ద రిజిస్టేషన్ అయినా తరువాత ఆమెకు అందవలసిన అన్ని సేవలను సకలమూలంలో అందించి వివరములను యమ్‌సిపి కార్డ్ నందు నమోదుచేయవలెను ప్రమాద సంకేతములు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికీ విధిగా సమీపములో ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి వారికీ అని సేవలను సకాలములో అందించి అవివారములను గర్భిణీస్త్రీకి వారి బందువులకు తెలియ నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసియున్న వసతులను గర్భిణీస్త్రీకి వారి బందువులకు తెలియజేయాలన్నారు. అలా చేయడం వలన మనం శిశు మరణాలను నివారించవచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 15 మిలియన్ల మంది పిల్లలు అకాల శిశువులుగా జన్మిస్తున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పుట్టే పది మంది శిశువులలో ఒకరు. కాబట్టి ఈ అంశంపై అవగాహన చాలా ముఖ్యమన్నారు. అకాల ప్రసవం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి, అకాల శిశు జననాల వల్ల ఎదురయ్యే సవాళ్లపై దృష్టి సారించడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మంది శిశువులలో ఒకరు అకాలంగా (గడువుకు ముందే) జన్మిస్తున్నారు. ఈ సంఖ్యను తగ్గించడం పై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం ప్రపంచ ప్రాధాన్యత అకాల ప్రసవం అనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ వంటి సంస్థలకు ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్య గుర్తింపు ఈ దినోత్సవాన్ని సూచించడానికి ఊదా రంగును ఉపయోగిస్తారు. నివారణ, సంరక్షణ అకాల ప్రసవానికి గల కారణాలను తెలుసుకోవడం, గర్భిణులకు సరైన సంరక్షణ అందించడం, మరియు అకాలంగా జన్మించిన శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడం యొక్క ఆవశ్యకతను ఈ దినోత్సవం నొక్కి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, డాక్టర్ కమలశ్రీ, జిల్లా వ్యాధినివారణ టీకాల అధికారి డాక్టర్ హేమంత్, జిల్లా రెవిన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధి పట్ల అవగాహన పెంచాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

మూర్ఛ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి వారిలో అవగాహన నింపి చైతన్యం పెంచాల్సిన బాధ్యత వైద్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని జి జి హెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్య రావు పిలుపునిచ్చారు. ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా జి జి హెచ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూర్ఛ వ్యాధి గురైన వారి పట్ల పలు జాగర్తలు తీసుకోవాలని అన్నారు. వారి చేతుల్లో తాళాలు పెట్టడం పరిపాటి అయిపోయింది అని అల కాకుండా వారి నాలుక పై ఒత్తిడి పడకుండా పల్లకు మధ్యలో ఏదైనా గట్టి వస్తువు ఉంచాలన్నారు. జీజీహెచ్ న్యూరిలాజి విభాగం ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. న్యూరాలజి విభాగం వైద్యులు డాక్టర్ నటరాజ్, డాక్టర్ ఎస్ హరి ప్రజల సందేహాల్ని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ ఏడుకొండలరావు, డాక్టర్ ప్రభాకర్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవిలత, న్యూరాలజి విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొచ్చిన్‌లో గృహ, పట్టణ పధకాల పై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ పట్టణంలో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబంధించిన పలు కేంద్ర పధకాల అమలు పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆర్థికశాఖ, కొచ్చిన్ స్మార్ట్ మిషన్ లిమిటెడ్, గ్రేటర్ కొచ్చిన్ అభివృద్ధి అధారిటీ, కొచ్చిన్ మునిసిపల్ కార్పొరేషన్, కొచ్చి మెట్రో రైల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంకు, కెనర బ్యాంకు, హడ్కో తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలో స్వచ్ఛ్ భారత్ మిషన్, అర్బన్, అమృత్, పియం ఆవాస్ యోజన పియంఎస్ విఏ నిధి, నుడం, పియం ఈ బస్ సేవ తదితర పధకాలు, కార్యక్రమాల పనితీరు, పురోగతి గురించి సమావేశంలో వారితో కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి శిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.



# మహా మహిమాన్వితం గాయత్రి నామ స్మరణం

## శోభాయమానంగా విశ్వ కళా భారతి వార్షికోత్సవం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
24 బీజాక్షరాలు గల గాయత్రి మహా మంత్రం అత్యంత మహా మహిమాన్విత మైనదని అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది. శేష శ్రీధర్ శర్మ మాట్లాడుతూ గాయత్రి మంత్ర జపం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, గాయత్రిని విశ్వామిత్రుడు ఎలా దర్శించగలిగాడు. గాయత్రి 24 తత్వాలు వాటి ప్రయోజనాలు వంటి ఎన్నో అంశాలను శేష శ్రీధర్ శర్మ వివరించారు. అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ చేస్తున్న సాహిత్య కృషిని వక్తలు అభినందించారు. ఎన్వి సీతారామ శర్మ, ఉషశ్రీ జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు..జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ జివి శివారెడ్డి, ఉప గ్రంథ పాలకురాలు కాళహస్తి సంపూర్ణ, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. మార్తాటి ఈశ్వరీ గోపాలరావును విశ్వ కళాభారతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఖజనా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథరావు, జంధ్యాల కామేశ్వరి, తదితరులు పోతన విరచిత భాగవత పద్యాలను హృద్యంగా మృదు మధురంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# 20న ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోండి**

**వైపాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 17)**
యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో ఈనెల 20వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళాలో దాదాపుగా 9 కంపెనీలు జాబ్ పాల్గొంటాయన్నారు. 19 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు జిరాక్స్ సరిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం రూ.13 వేల నుంచి రూ.20 వేల వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి. విజయకుమారి సెల్ 9553945387, 8187084281 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు..

# వృద్ధుల చట్టం 2007పై అవగాహన ఉండాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 17)**
రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో సోమవారం ఎం కె ఆర్ కాలనిలో తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 పై అవగాహన కలిగించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు, వృద్ధులకు వారి పిల్లలు మరియు వారసుల నుండి ఆర్థిక సహాయం, సంరక్షణ పొందే హక్కు ఉంటుందని అన్నారు. ఈ చట్టం కింద తమను తాము పోషించుకోలేని సీనియర్ సిటిజన్లు తమ పిల్లలు లేదా బంధువుల నుండి నెలవారీ భరణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.తమ సొంత సంపాదన లేదా ఆస్తితో గౌరవప్రదమైన జీవితం గడపలేని సీనియర్ సిటిజన్లకు వారి పిల్లలు లేదా చట్టపరమైన వారసుల నుండి నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకునే హక్కు ఉంటుందని అన్నారు.ఒకవేళ ఒక సీనియర్ సిటిజన్ తమ ఆస్తిని పిల్లలకు బహుమతిగా ఇచ్చి పిల్లలు సంరక్షణను అందించడంలో విఫలమైతే ఆ బహుమతిని రద్దు చేయమని కోరడానికి వారికి అధికారం ఉందని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్,వెల్ఫేర్ కార్యదర్శి మనోహర్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, రాష్ట్ర న్యాయవాదుల గుమస్తాల అధ్యక్షుడు సయ్యద్ యాసిన్, ఎ ఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మెప్మా సిబ్బంది, న్యాయ సేవాధికార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రీ ఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, పార్థసారధి, జాన్సన్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఈపిటిఎస్ వెబ్‌సైట్‌లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కందులకు జన్మదిన శుభాకాంక్షలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో సకల మాల ధారణ స్వాములకు పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, బిసిసెల్ నియోజకవర్గ నాయకులు పాశం నరసింహారావు (రాజు)లు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కరుణ, కటాక్షాలు ఎమ్మెల్యే కందుల కుటుంబానికి పుష్కలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల టిడిపి యువ నాయకులు పుట్టా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యలు ఆదివారం రాత్రి మార్కాపురంలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువా కప్పి, పూలకుండీ అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# లైంగిక వేధింపుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
చిన్నపిల్లల మీద లైంగిక వేధింపులు సాధ్యమైనంత వరకు దగ్గర బంధువుల ద్వారానో తెలిసిన వారి ద్వారా జరుగుతాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకమైన దృష్టిని పెట్టాలని జిల్లా న్యాయ సేవాధిక సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం మైనంపాడులోని డైట్ కళాశాలలో నిర్వహించిన ఫోక్సో యాక్ట్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కాబోయే ప్రతి ఉపాధ్యాయుడు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు కనీస స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ద్వారా జీతం పొందే ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగైన ఇటువంటి ఫోక్సో నేరాలలో పాల్గొన్నట్లయితే వారికి 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువైనా శిక్షలు కలిగి ఉంటారని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థలు కల్పించే ఉచిత న్యాయ సహాయం గురించి కూడా అవగాహన కలగజేయాలన్నారు. అదే విధంగా సరదాగా మొదలు పెట్టినటువంటి చెడు వ్యసనాలు మద్యపానానికి ధూమపానానికి దూరంగా ఉండాలని తద్వారా ఆరోగ్యాన్ని ఆర్థిక పరిస్థితులను నియంత్రించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని డైట్ కళాశాల ప్రిన్సిపల్ సామ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం చట్టాల పట్ల అవగాహన కల్పించి సమాజంలో మంచి ఉపాధ్యాయులుగా తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మార్కండేయులు, తిరుపతయ్య, శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, సెమినార్లు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 17)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తదుపరి గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, బాలికలకు స్కిప్పింగ్ పోటీలు, జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. వారితో పాటుగా ఉపాధ్యాయులు మీర్జాపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు, మండల పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాహేలు, ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు విజయ, పాఠకులు, సందర్శకులు పాల్గొన్నారు. 18వ తేదీ మంగళవారం గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, డస్టర్ గేమ్స్, స్కిప్పింగ్, పాటల పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమాలన్ని గ్రంథపాలకుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయన్నారు.

## డిగ్రీ స్పాట్, మేనేజ్‌మెంట్ అడ్మిషన్లు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17) ఒంగోలు బైపాస్ రోడ్‌లో ఉన్న శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల కోసం స్పాట్, మేనేజ్‌మెంట్ అడ్మిషన్లు నవంబర్ 17 నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కళాశాల డీన్ డి ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అసలు విద్యార్హతల సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500. మేనేజ్‌మెంట్ లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని అధికారులు చెప్పారు.

కళాశాలో అందుబాటులో ఉన్న కోర్సులు:

బి.ఏ (హిస్టరీ), బి.కామ్ (కంప్యూటర్స్), బి.ఎస్.సి (కంప్యూటర్స్ సైన్స్), బి.ఎస్.సి (ఆక్వా కల్చర్ ), బి.ఎస్.సి (మైక్రోబయాలజీ), బి.ఎస్.సి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), అలాగే మరిన్ని కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. అర్హత గల విద్యార్థులు వీలైనంత త్వరగా కళాశాలను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని డీన్ తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలి

### డిఆర్‌డిఏ వెలుగు జిల్లా అధికారులతో మంత్రి డోలా సమీక్ష



(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 17)
అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో డిఆర్‌డిఏ, వెలుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ వెలుగు ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, రుణాలు అందించాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఈ నెల చివరి లోపు మండలాల వారీగా రుణాల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వెలుగు సిబ్బంది పనితీరును అధికారుల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఉషోదయ వృద్ధాశ్రమం సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సోమవారం ఒంగోలు పట్టణంలోని బలరాం కాలనీలో ఉన్న ఉషోదయ వృద్ధాశ్రమం సందర్శించారు. అనంతరం అక్కడ వసతి, భోజన సదుపాయాలను పరిశీలించి వృద్ధులకు అందే న్యాయ సహాయం గురించి వివరించారు.

## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం









(షణ్ముఖ వెలుగు, దొనకొండ, నవంబర్ 17)
ప్రకాశం జిల్లా దొనకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థం జరిగిన వనభోజన మహోత్సవ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆర్యవైశ్యులతో కలిసి వన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సభలో ఆర్యవైశ్యులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళ హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల, జిల్లా నాయకులు, ఆర్యవైశ్య మహిళా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మి మోహన్, జనరల్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసరావు, సింగంశెట్టి మల్లి, సూర్య మోహన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శిద్ధా సుధీర్ కుమార్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 17)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్న సంభవించిన మొంత తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలకు పత్తి పంట దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని ఈ ప్రాంతంలో ఎంతో కొంత మిగిలి ఉన్న ప్రతి పంటను కొనుగోలు చేయడానికి ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని కానీ పత్తి పంట లో సాధారణంగా 8 నుండి 12% తేమ ఉన్న పత్తిని కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొంటుందని కానీ ఈ తుఫాను ప్రభావంతో దిగుబడి చెందిన ప్రతిలో అధిక శాతం తేమ ఉంటుందని అందువలన పత్తి తేమశాతం 18% నుండి 20% వరకు ఉన్న పత్తిని సైతం కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్‌కి విన్నవించారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి రైతులకు న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, ఆర్డీవో, మార్క్ఫెడ్ ఎండి, ఎమ్మార్వో, మార్కెట్ యార్డ్ పాలకవర్గం, తెలుగుదేశం నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.









## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసిన మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17) మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి స్కూల్స్‌లోని విద్యార్థులకు స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మధ్యాహ్నం భోజన విరామంలో లైబ్రరీ వారోత్సవాల సభ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 17)
మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మధ్యాహ్నం భోజన విరామంలో లైబ్రరీ వారోత్సవాల సభ లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు బి హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు, చరిత్ర అధ్యాపకులు గారపాటి గోపీ చంద్ ప్రకాష్, లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు బి హనుమంతరావు, కామర్స్ అధ్యాపకులు జ్యోతి, హిందీ అధ్యాపకులు రఫీ, బోటనీ అధ్యాపకులు గంగాభవాని, ఆంగ్ల అధ్యాపకులు సుబ్బాచారి, తెలుగు అధ్యాపకులు మాధవరెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసులు, జంతుశాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు, గణిత శాస్త్ర అధ్యాపకులు మల్లికార్జున, అర్ధశాస్త్ర అధ్యాపకులు వల్లూరయ్య లైబ్రరీ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం లైబ్రరీ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

## ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికుల ఎదురు చూపులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
ఒంగోలు డిపో నుండి శ్రీశైలంకు బస్సులు వేయడంతో జిల్లాలో ఎక్కువ శాతం బస్సులను తరలించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మార్కాపురం గిద్దలూరు వెళ్లే ప్రయాణికులు మాట్లాడుతూ సరి పడే విధంగా ఆర్టీసీ వాళ్ళు బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు.



## ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్ఐ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌కుమార్, ఎస్ఐ వి వేమనలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం రాత్రి స్థానిక సాయి ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా కట్ చేయించారు. అనంతరం సిఐ, ఎస్ఐలు కేక్ ఎమ్మెల్యేకు తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# అంగరంగ వైభవంగా వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కందులకు భారీగా బాణాసంచా కాల్చి, పూల వర్షం కురిపించి వరికుంట్ల అనిల్ ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి, బొకే అందించి గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, డేవిడ్, వరికుంట్ల నిరంజన్, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాజ్ బేగం, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మహమ్మద్, గాలిముట్టి నరసింహారావు, టెంట్ హౌస్ రాము, షేక్ షబ్బీర్, ముని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల చెరువు హైస్కూల్‌కు బస్సు ఏర్పాటు చేయాలి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 17)

తర్లుపాడు ద్వారా పరిసర గ్రామాలు విద్యార్థిని, విద్యార్థులు తుమ్మచెరువు జడ్పీ హైస్కూల్ కు రావాలంటే మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా సీత నాగులవరం, సూరేపల్లి, కేతగుడిపి, బుడ్డ పల్లి, జగన్నాధపురం వంటి గ్రామస్తుల విద్యార్థులకు తుమ్మల చెరువు మీదుగా ఆర్టీసీ బస్సును తిప్పవలసిందిగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజే) తరపున ఆర్టీసీ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం ఇచ్చి దాదాపు నెల కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మీకోసం కార్యక్రమంలో ఇంఛార్జి సబ్ కలెక్టర్‌కు ఎంపీజే సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎంపీజే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో తుమ్మల చెరువు హైస్కూల్ వెళ్లలేక మానుకొన వలసిన పరిస్థితి ఉందని, ఈ దారిలో విష కీటకాలు కూడ ఉన్నందున మార్కాపురం నుంచి తాడివారి పల్లికు వెళ్లే బస్సును ఈ గ్రామాల మీదుగా తిప్పాలని, ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు పి మహబూబ్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని దూడ మృతి అంత్యక్రియలు నిర్వహించిన జంతు ప్రేమికులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

గురువారం ఉదయం 11 గంటలకు కర్నూల్ రోడ్డు న్యూ వర్మ గ్రాండ్ నందు ఒకటిన్నర సంవత్సరం వయసుగల దూడ ను ఓ వాహనం ఢీకొట్టింది. దీంతో దూడకు నడుము విరిగింది. ఇది గమనించిన జంతు ప్రేమికులు మాచవరపు నాగ ఆంజనేయులు, రావిశెట్టి సురేష్‌లు దూడను పసు వైద్యశాల నందు చేర్చి వైద్యం చేయించారు. అయితే సోమవారం ఉదయం దూడ చనిపోయినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆ దూడను మాచవరపు నాగాంజనేయులు, రావిశెట్టి సురేష్, నేరెళ్ల శ్రీనివాసరావులు మానవతా ధర్మంతో ఒంగోలు నగరంలోని అప్పాయిగుంట వద్ద స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది.

# ఇమాంసా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ ఆధ్వర్యంలో సోమవారం విశ్వనాధపురం సెంటర్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, డేవిడ్, వరికుంట్ల నిరంజన్, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాజ్ బేగం, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మహమ్మద్, గాలిముట్టి నరసింహారావు, టెంట్ హౌస్ రాము, షేక్ షబ్బీర్, మహమ్మద్, షేక్ కరీమున్, షేక్ జిలాని, రఫీ, సందాని, వెంకటేష్, ముని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




## పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ బిల్వార్చన






(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 17)

కార్తీకమాసంలో శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నెల రోజులుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని అలాగే కార్తీక సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భాలలో సేవ చేసిన వారికి అల్పాహారం ఏర్పాటు చేసిన దాతలకు దేవస్థానం కమిటీ ముందుగా శివునికి భస్మం కుంకుమ బిల్వపత్రాలతో అర్చన చేయించి స్వామివారి ప్రసాదం అందించే ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలు శివపురం మురళీకృష్ణ, చిలక నిరంజన్‌రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

## నాటిన పైరును చెడగొట్టిన దుండగుల పై చర్య తీసుకోవాలి మక్కెన సుజాత విన్నపం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 17)

సర్వే నెంబర్ 34/ ఏలో 1.28 సెంట్లు తనకు హక్కుగా ఉన్న పొలంలో తాను 20 రోజుల క్రితం పొగాకు పైరు నాటడం జరిగిందని మక్కెన సుజాత తెలిపారు. గత రాత్రి పచ్చ వెంకటేశ్వర్లు, గుదే సునీత భర్త శ్రీను ట్రాక్టర్‌తో తన పైరును పూర్తిగా చెడగొట్టి నష్టపరిచారు. దాని పై స్థానిక ఎస్సై, సీఐ కి ఫిర్యాదు చేయగా సోమవారం సదరు ట్రాక్టర్ నెంబర్ ఏపీ 27 సిసి/2504ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. వారం క్రితం కూడా గుదే సునీత, పచ్చ వెంకటేశ్వర్లు ఇరువురు తనపై దాడికి ప్రయత్నం చేశారని ఆ రోజు కూడా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇటీవల కాలంలో తనకు చెందిన పొలాన్ని చల్లగిరిగిల సర్వే నెంబరు 31 , 34/ఏ, 45 , కనిగిరి సర్వేనెంబర్ 1000, 936లో తనకు హక్కుగా ఉన్న పొలాన్ని అక్రమంగా పచ్చువ వెంకటేశ్వర్లు, గుదే సునీత ఆన్లైన్ చేయించుకోవడం జరిగింది. సర్వే నెంబర్ 45లో 3.66 సెంట్లు పచ్చువ వెంకటేశ్వర్లు గుదే సునీత హక్కు కాగా 8.82 సెంట్లు పొలాన్ని అక్రమంగా ఆన్లైన్ చేయించుకుని కనిగిరి సబ్ రిజిస్ట్రార్ లో కాకుండా బాపట్ల సబ్ రిజిస్ట్రార్ లో ఆదర్శ ప్రాజెక్టు సంస్థకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై సెప్టెంబర్ 29న కనిగిరి గ్రీవెన్స్ సెల్ కు వచ్చిన కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, సిఐ, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసారు. తక్షణం తమ భూమి ఆన్లైన్ సమస్యలను రెవెన్యూ, పోలీసు వారు పరిష్కరించి తోడ్పడవలసిందిగా మక్కెన సుజాత అధికారులను కోరారు.

# గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో వైభవంగా ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతులు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక దర్శి రోడ్డులోని గునుపూడి భాస్కర్ నివాసం వద్ద మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కందులకు భారీగా బాణాసంచ కాల్చి, పూల వర్షం కురిపించి గునుపూడి దంపతులు శాలువా కప్పి బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది, నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పేదలకు అన్నదానం, వందమంది అనాధలకు చీరలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, డేవిడ్, వరికుంట్ల నిరంజన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాజ్ బేగం, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మహమ్మద్, గాలిముట్టి నరసింహారావు, టెంట్ హౌస్ రాము, షేక్ షబ్బీర్, మహమ్మద్, సామి రాజా, భూమా రాంబాబు, కల్లూరి సోమయ్య, తలమల్ల వెంకట్రావు, ముని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకల దృశ్యమాలిక...




































